నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,6 ఏప్రిల్ 2025 8 పేజీలు

## టిప్పర్ లారీ ఢీకొనడంతో యువకుడికి తీవ్ర గాయాలు

### – భీమవరం ఓవర్ బ్రిడ్జిపై జరిగిన ఘటన




**భీమవరం,మేజర్న్యూస్** : భీమవరం పట్టణంలో శనివారం ఓవర్ బ్రిడ్జిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. విస్సాకోడేరు మండలానికి చెందిన పెనుమాక బాల సుందర్ అనే యువకుడు, ద్విచక్రవాహనంపై విస్సాకోడేరు నుండి భీమవరంకు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రయాణిస్తున్న సమయంలో వేగంగావచ్చిన టిప్పర్ లారీఅతని బైక్‌ను

- తరువాయి 2లో..

## అణగారిన వర్గాల అభ్యున్నతికి
# పాటుపడిన జగజ్జీవన్ రామ్

### - జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు,మేజర్న్యూస్** : సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన డా.బాబు జగజ్జీవన్‌రామ్ నేటి తరానికి ఆదర్శనీయులని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. డా.బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)తో కలిసి స్థానిక ఓవర్ బ్రిడ్జ్ వద్ద డా.బాబు జగజ్జీవన్‌రామ్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ డా.బాబు జగజ్జీవన్‌రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికిఎంతోపాటుపడ్డారని, సమాజంలో అంటరాని తనం, సామజిక అసమానతలురూపుమాపేందుకు అలుపెరగని కృషి చేశారన్నారు. అటువంటి నాయకులను స్మరించుకుని వారి జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ డా.బాబు జగజ్జీవన్ రామ్ పేదల సంక్షేమానికి కృషిచేశారన్నారు. సమాజంలో కుల వివక్ష, అంటరానితనం రూపుమాపేందుకు తన జీవితాన్ని అంకితం చేసారని, వారు చూపిన బాటలో నేటి యువత నడిచి సమాజాభివృద్ధికికృషిచేయాలన్నారు.

కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జయప్రకాశ్,మైనారిటీల సంక్షేమశాఖాధికారి ఎన్.ఎస్. కృపావరం, షెడ్యూల్డ్ కులాల సంఘాల నాయకులు పొలిమేర హరికృష్ణ, మెండెం సంతోష్ కుమార్, దాసరి ఆంజనేయులు, మేతర అజేయబాబు, కలపాల రవి,నేతలరమేష్ బాబు, ధనియాల శంకర్, ప్రభృతులు పాల్గొన్నారు.

## బడుగుల సంక్షేమం,కార్మికుల అభ్యున్నతికి
# కృషిచేసిన జగ్జీవన్ రామ్

### – జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం,మేజర్న్యూస్** : బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతోత్సవాలను పురస్కరించుకొని శనివారం కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,తదితరులు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు.జ్యోతిని వెలిగించి వేడుకలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సేవ చేస్తూనే కుల నిర్మూలన ఉద్యమాలు నడిపిన గొప్ప నాయకులుగా బాబూ జగ్జీవన్ రామ్ చరిత్రలో నిలిచిపోయారని కలెక్టర్ తెలిపారు. రాజకీయ రంగంలోనూ

- తరువాయి 2లో..

# 11న సీఎం చంద్రబాబు పర్యటన

### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ వెట్రి సెల్వి

**ఆగిరిపల్లి,మేజర్న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 11వ తేదీన నూజివీడు నియోజకవర్గంలో పర్యటించనున్న దృష్ట్యా పర్యటన ఏర్పాట్లను శనివారం మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పరిశీలించారు.ఆగిరిపల్లి శివారు వడ్ల మానులో హెలిప్యాడు,బహిరంగసభకుసంబందించి అధికారులు ప్రతిపాదించిన ప్రదేశాలను కలెక్టర్ పరిశీలించారు.హెలిప్యాడ్‌కు ప్రతిపాదించిన స్థలంలో హెలికాప్టర్ లాండింగ్ అయ్యేందుకు అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని, పరిసర ప్రదేశాలలో పటిష్టమైన భద్రతా ఉండేలా స్థలాన్ని గుర్తించాలన్నా రు. హెలీప్యాడ్ నుండి బహిరంగ సభకు తక్కువ దూరం ఉండేలా చూడాలన్నారు. బహిరంగ సభకు హాజరయ్యే ప్రజల సంఖ్య ననుసరించి అంత సామర్ధ్యం కలిగిన ప్రదేశాన్ని గుర్తించాలన్నారు. వేసవి దృష్ట్యా బహిరంగ ప్రదేశంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని, హాజరయ్యే ప్రజల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నా రు.హెలీప్యాడ్, బహిరంగ సభ నిర్వహించనున్న ప్రదేశాలు భద్రతా



పరంగా అనువైన ప్రదేశాలను గుర్తించాలన్నారు. కలెక్టర్ వెంట నూజివీడు సబ్ కలెక్టర్‌స్మరణ్‌రాజ్, తహసీల్దార్ పి.ఎన్.వి.ప్రసాద్, ఎంపిడిఓ బి.ఆనంద బాబు, అగిరిపల్లి సర్పంచ్ చౌటపల్లి లక్ష్మి విక్టర్ బాబు, వడ్లమాను సర్పంచ్ జలసూత్రంలక్ష్మి, కుమారి, టీడీపీ నాయకులు నెరుసు సతీష్, చిట్నేని శివరామకృష్ణ, మైనార్టీ నాయకులు ఎస్ ఎస్ బాబు,సర్పంచ్‌లు నక్కనబోయిన వేణు,ఆరేపల్లి శ్రీనివాసరావు ,దొండ్డ పాటి ఏసుపాదం,పామర్తి నరసింహా రావు, మాజీ జడ్పీటీసీ కె.రాంబాబు,బీజేపీ మండల అధ్యక్షులు కె.బాబురా వు,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను పట్టించుకోలేని
# వైసీపీ నాయకులను నిలదీయండి..

### – మంత్రి రామానాయుడు



**పాలకొల్లు,మేజర్న్యూస్** : రాష్ట్రంలో గత వైసిపి ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని, రైతులను పట్టించుకోలేని వైసీపీ నాయకులు జెండా పట్టుకుని వస్తే నిలదీయాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పోడూరు మండలం పెనుమదం గ్రామంలో శనివారం ఒకే రోజున రూ.1.26 కోట్లతో పంట కాలవలు, డ్రైన్ల వెంబడి నాలుగు రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కాలువల వెంబడి స్వయంగా మోటార్ సైకిల్ నడుపుకుంటూ రైతులు, కూటమి నాయకులతో కలిసి వెళ్లారు.ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రజలు మహిళలు మంత్రి రామానాయుడుకు స్వాగతం పలికారు.పూలవర్షంకురిపించి బాణాసంచా కాల్చారు.మంత్రి రామానాయుడు భూమి పూజ జరిపి శిలాఫలకాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో సాగునీటి వ్యవస్థను, రైతులను గాలికి వదిలేసాడు అన్నారు. పంట కాలువలు, మురుగు కాలువలలో ఒక తట్ట మట్టి పూడిక తీత పనులు నోచుకోలేదన్నారు.లాకులు,షట్టర్స్,డోర్స్, రోప్స్ వంటి వాటికి మరమ్మత్తులు మాట అటుంచి కనీసం గ్రీజు వంటి మెయింటినెన్స్ కూడా చేయలేకపోయారు. చంద్రబాబు సాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టి రైతాంగానికి మేలు జరిగే పనులను చేపడుతున్నారనీ మంత్రి రామానాయుడు తెలిపారు.

జగన్ లస్కర్లకు జీతాలు ఎగ్గొడితేచంద్రబాబు జీతాలు ఇచ్చి ఆదుకు న్నారన్నారు.జగన్ రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేయగా నేడుచంద్రబాబు అన్నదాత సుఖీభవ కింద 20వేలు కూటమీ ప్రభుత్వం అందిస్తుందన్నారు.

# వెనకబడిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగజ్జీవన్ రామ్





కైకలూరు,మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన మహా మేధావి. అతను బాబూజీగా ప్రసిద్ధుడు భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. అలాంటి మహా నేత బాబు జగ్జీవన్ రామ్ కైకలూరు మండలం ఆటపాక పంచాయతీ జాన్ పేట గ్రామములో స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూల మాల నివాళులు అర్పించారు. శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ దేశ వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు రక్షణ మంత్రి గాను ఆహారపు కొరత ఉన్నప్పుడు హరిత విప్లవం. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విట్టల్ రావు, బొమ్మన బోయిన విజయలక్ష్మి, మాల్యాద్రి, గ్రామ సర్పంచ్,ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకులు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** అత్యున్నత స్థాయికి ఎదిగిన మహానుభావుడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని,భారతదేశ చరిత్రలో ఎక్కువ కాలం కేంద్ర మంత్రిగా పనిచేసిన ఘనత ఆయనకే దక్కిందని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అందుగుల ఫ్రాన్సిస్,ఎమ్మార్పీఎస్ నాయకులు ఉంద్రాజవరపు పెంటయ్య, మర్రి శ్రీనివాస్,బొబ్బర ఎలీషాలు అన్నారు. డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక అరుంధతి కాలనీలోని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అందుగుల ఫ్రాన్సిస్, నాయకులు ఉంద్రాజవరపు పెంటయ్య, మర్రి శ్రీనివాస్, బొబ్బర ఎలీషాలు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రంలోని వెనకబడిన వర్గానికి చెంది అత్యున్నత స్థాయికి ఎదిగిన మహానుభావుడని పేర్కొన్నారు. జగజ్జీవన్ రామ్ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు,అరుంధతి కాలనీ నాయకులు మరి రమేష్,నక్క శివాజీ,దొండపాటి బాలు,మనెల్లి బాలు,జాలపర్తి నాగు, మర్రి దుర్గాప్రసాద్,డి సుదర్శన్, చిడిపి గంగాధరరావు, పండు, సిహెచ్ కుటుంబరావు, ఏసు పాదం,కోటా ప్రసాద్ పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు



**– వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసి యున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శి ంచుకోవడం జరిగి ంది. ఈ సందర్భంగా కార్యని ర్యాణా ధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ. 2,18,640/–, అన్నదాన విరాళాల ద్వారా రూ. 76,104/–లు, కేశఖండన ద్వారా రూ. 6,880/–, తులాభారం ద్వారా రూ. 200/– లడ్డూ ప్రసాదాల ద్వారా రూ. 24,000/–, స్వామివార్కి కానుక ద్వారా 110/– మొత్తం రూ. 3,25,934/–లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండి తులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమా చార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

---

# భారత రైల్వే వారోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ



భీమవరం,మేజర్ న్యూస్ : నరసాపురం డివిజన్ రైల్వే అధికారుల, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ లో ఈనెల 10 నుంచి జరిగే భారత రైల్వే వారోత్సవాల కార్యాచరణ బ్రోచర్ ను జెడ్ఆర్ యుసీసీ మెంబర్ కోరా రామ్మూర్తి ఆవిష్కరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 10న జంక్షన్ రైల్వే స్టేషన్ లో వారోత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, 16నా ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, వీరవాసరం, పాలకొల్లు, నరసాపురం, ఆకివీడు రైల్వే స్టేషన్ లో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామని, 16న రైల్వే ఉత్తమ ఉద్యోగులకు సత్కారాలు, కార్మికులకు నూతన వస్త్రాలను అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్ ఆర్ యు సీసీ మెంబర్ అరసవల్లి సుబ్రమణ్యం, టౌన్ రైల్వే స్టేషన్ సీనియర్ టిసి కడలి విజయ్ కుమార్, టిటిఐ వివేక్ బాబు,న్యాయవాది సూరిశెట్టి కల్పన, అడబాల శివ, గాదిరాజు వెంకటేశ్వర రాజు, కోప్పినిడి బాబీ తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ లారీ ఢీకొనడంతో యువకుడికి తీవ్ర గాయాలు

**మొదటిపేజి తరువాయి**

ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యువకుడు టిప్పర్ వెనుక చక్రం కింద పడిపోయాడు. అతడికి శరీరంపై తీవ్ర గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనం పూర్తిగా నుజ్జునుజ్జుఅయింది. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్సును పిలిచి,గాయపడిన బాల సుందర్‌ను భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రి వర్గాల ప్రకారం ఆయన పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై భీమవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# బడుగుల సంక్షేమం,కార్మికుల అభ్యున్నతికి కృషిచేసిన జగ్జీవన్ రామ్

**మొదటిపేజి తరువాయి**

ప్రవేశించిన ఆయన వివిధ పదవుల్లో సమర్థంగా పని చేశారన్నారు. ప్రధానంగా కుల నిర్మూలన కోసం ఉద్యమాలు నడిపారన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ ప్రవేశపెట్టి శాశ్వతంగా ఆహార సమస్యకు పరిష్కారం చూపారన్నారు. కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి వారి అభ్యున్నతికి కృషి చేశారన్నారు. వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు చదువుకోవాలన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ చాలా గొప్ప వ్యక్తిని, భారతదేశ చరిత్రలో లేనివిధంగా సుమారు 30 సంవత్సరాలు కేంద్ర మంత్రులు గాను,ఉపప్రధాని మంత్రిగా పనిచేయడం ఎంతో గర్వకారణం అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సమానత్వంతో ఉండాలనే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాలతో పాటు స్త్రీలకు కూడా విద్య విషయంలో అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సమావేశములో డివిఎంసి సభ్యులు చీకట్లమిల్లి మంగరాజు,పొన్నమండ బాలకృష్ణ,తెన్నేటి జగ్జీవన్, బంగారు కరుణ రాజు,తాడికొండ జయకృష్ణ, సత్య సుధామ సభ్యులు, న్యాయవాది విజయ రాజు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు మాట్లాడుతూ ఏప్రిల్ నెలను సామాజిక మాసంగా భావిస్తామని ఈ నెలలోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషిచేసిన సంఘసంస్కర్తలు,మహనీయులు బాబు జగజ్జీవన్ రామ్,జ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి గొప్ప వ్యక్తులు జన్మించారన్నారు. భీమవరంలో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని విన్నవించారు. ఈ కార్యక్రంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిక అధికారి బి.వి.ఎస్.బి రామాంజనేయరాజు,జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, తణుకు మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, ఏఎస్ డబ్ల్యూ ఓ సిహెచ్.భానుమతి, సూపరింటెండెంట్ ఎస్.ఎన్.వి.సత్యనారాయణ,వసతి గృహ సంక్షేమ అధికారులు,కళాశాల విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా చలి వేంద్రాలు




**సామర్లకోట, మేజర్ న్యూస్** : సామర్లకోట పట్టణ పరిధిలో పలు ప్రధాన కూడలిలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయలు చిన రాజప్ప ఎంతో అట్టహాసంగా ప్రారంభించారు. అయితే వాటి నిర్వహణ లో మున్సిపల్ అధికారులు కేవలం ఒకటే లేదా రెండు కూలింగ్ వాటర్ కేన్‌లను చలివేంద్రాల్లో ఏర్పాటు చేయడంతో మధ్యాహ్నం సమయానికే మంచినీళ్లు లేకుండా కాలిగా దర్శనమిస్తున్నాయి. పాదచారుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని పలువురు పేర్కొంటున్నారు.

# భీమడోలు ఆరోగ్య కేంద్రం సేవలు అభినందనీయం

### ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు




**భీమడోలు,మేజర్‌న్యూస్ :** ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు అధ్యక్షతన భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ, సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు డాక్టర్ ఎన్ సునీత ఆధ్వర్యంలోని. వైద్యులు, సిబ్బంది అందజేస్తున్న సేవలు అభినందనీయమని టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అన్నారు.ఇదే తరహా సేవలు మరింత విస్తృత స్థాయిలో అందజేసేందుకు ఆరోగ్య కేంద్రాన్ని అప్ గ్రేడ్ చేయవలసిన అవసరం ఉందని . తెలిపారు. టిడిపి నాయకులు కరుటూరి వెంకట జగప్రసాద్ తన జన్మదినం పురస్కరించుకొని సామాజిక ఆరోగ్య కేంద్రానికి 40 వేల రూపాయల విలువ గల వాటర్ కూలర్ యూనిట్ ను శనివారం గన్ని వీరాంజనేయులు చేతుల మీదుగా సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఆరోగ్య కేంద్రానికి అందజేశారు. దీనిని ఆరోగ్య కేంద్రం మత్తు వైద్య నిపుణులు డాక్టర్ అశ్విని స్వీకరించారు. అనంతరం రోగులకు టిడిపి నాయకుల జన్మదినం పురస్కరించుకొని రొట్టెలు ,పండ్లు పంపిణీ చేశారు. రోగులకు అందుతున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక ఆరోగ్య కేంద్రం ద్వారా రోగులకు ఉత్తమ సేవలు అందుతున్నప్పటికీ,కొన్ని కనీస సౌకర్యాలు కల్పించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. దీనిని దృష్టిలోఉంచుకొని టిడిపి నాయకులు దాతల రూప ంలో వ్యవహరించటం అభినందనీయమని, ఇతరులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రష్మీ, ఇతర సిబ్బందితోపాటు అభివృద్ధి కమిటీ సభ్యులు ఎం. సుబ్రహ్మ ణ్యం, వై శ్రీనివాస్, జడ్పిటిసి మాజీ సభ్యులు కరణం పెద్దిరాజు, భీమడోలు ఎఎంసీ మాజీ చైర్మన్ డి పుల్లయ్య నాయుడు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న క్షేత్రం శనివారం ఉదయం గోవింద నామస్మరణలతో మార్మోగింది. రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు,పదవ తరగతి ఇంటర్ పరీక్షలు మోగియడంతో విద్యార్థులను మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు శనివారం ఆలయ విభాగాలు అన్ని భక్తులతో కిటకిటలాడాయి. కేశఖండనశాల క్యూ లైన్లు,అనివేటి మండపం, తూర్పు రాజగోపాల ప్రాంతం, జంట గోపురాలు ప్రసాదం టికెట్ కౌంటర్లు భక్తులతో నిండాయి. ఆలయ సిబ్బంది వేసవి కావడంతో క్యూలైన్లో మంచినీటి సరఫరాను చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు పర్యవేక్షణ చేశారు.

## మాతృ మూర్తులచే కనకదుర్గమ్మకు కుంకుమ పూజలు

### హిందూ ధార్మిక శక్తిని సాధిద్దామన్న తనికెళ్ల సత్య రవికుమార్



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** సనాతన ధర్మంలో మాతృమూర్తులకి విశిష్టమైన స్థానం ఉందని సత్సంగముచే శారీరిక మానసిక సామాజిక ఆధ్యాత్మిక బుద్ధి వికాసం కలుగునని తద్వారా సామాజిక చింతన పెరుగుతుందని ప్రతి హిందూ ధార్మిక శక్తిని సాధిద్దామని విశ్వహిందూ పరిషత్ ఉభయ తెలుగు రాష్ట్రాల క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం నందు శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో మాతృమూర్తులచే శ్రీ కనక దుర్గమ్మ తల్లికి కుంకుమ పూజలు మరియు సత్సంగము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తనికెళ్ల సత్య రవికుమార్ విచ్చేసి మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో విశేషంగా మహిళలు పాల్గొన్నారు. ప్రముఖ పురోహితులు శివరామ పూజా కార్యక్రమాలు చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు యరమాల సత్యనారాయణ,వేదుల జనార్ధనరావు. పైడిమాల కృష్ణ, పీతల వెంకటేశ్వరరావు, దాసరి ప్రమోద్, రాజశేఖర్, పోతురాజు హనుమంతు, య రమాల ముక్కయ్య పివి సుబ్బారెడ్డి, ఏలూరి చందు, మాతృమూర్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి నేతకు పరామర్శ



ద్వారకతిరుమల, మేజర్ న్యూస్: దానికి వైఎస్ఆర్సిపి నేత ఇమ్మడి నాగబాబును గోపాలపురం మాజీ ఎమ్మెల్యే తలారి వెంకటరావు శనివారం ఉదయం పరామర్శించారు. ఇటీవల కాలంలో అనారోగ్యంతో ఆయన నాగు తండ్రి నారాయణ రావు మృతి చెందారు.

వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబంలో ధైర్యాన్ని నింపి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ క్రమంలో పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, రుద్ర శివాజీ, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, పాకలపాటి భీమేశ్వరరావు, కొల్లు సుబ్బారావు, ఇమ్మడి పవన్ కుమార్, మానుకొండ సుబ్బారావు ఉన్నారు.

## తాసిల్దార్ సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపిన శంకు



నర్సాపురం, మేజర్ న్యూస్ : ఇంచార్జ్ తాసిల్దార్‌గా ఐవివి సత్యనారాయణ నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ తాసిల్దార్‌గా పనిచేస్తున్న టి రాజరాజేశ్వరి వ్యక్తిగత కారణాలతో నెలరోజుల పాటు సెలవు పెట్టారు. నరసాపురం, యలమంచిలి, పాలకొల్లు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్‌గా పనిచేస్తున్న ఐవివి సత్యనారాయణను ఇన్చార్జిగా నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు జారీ చేశారు. శనివారం కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కర నాయుడు తాసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.మల్లాడి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అరుంధతి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** మండలంలోని దర్భగూడెం గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. అరుంధతి యువసేన సంఘం, అరుంధతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ దళిత వర్గాల అభివృద్ధి కోసం బాబు జగజ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిది అని కొనియాడారు. ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్, వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ సున్నం సురేష్, టిడిపి గ్రామ ప్రెసిడెంట్ తమ్మన సాంబశివరావు, అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ కుమ్మరపల్లి ప్రకాశం, సంఘం పెద్దలు జాలా పెద్దిరాజు, తగరం నాగు, యూత్ అధ్యక్షులు కలపాల రాము, ఆదూరి రాంబాబు, వంశీ, అప్పలరాజు గూడెం యూత్ సభ్యులు బిజెపి నాయకులు సుబ్బారావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

# ఆలస్యం కానున్న ధాన్యం సేకరణ కార్యక్రమం



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** మండలంలో వరి కోతలు ఆలస్యంగా ప్రారంభమైన నేపథ్యంలో ధాన్యం సేకరణ కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభం కానుంది. ఈనెల 10వ తేదీ నుంచి ధాన్యం సేకరణ కార్యక్రమం ముమ్మరంగా ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ధాన్యం కొనుగోలు ను కూటమి నాయకులు శాసనసభ్యుల చేతులు మీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మండలంలో ప్రస్తుత సీజన్లో 12,800 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు జరిగింది. అధిక శాతం రైతులు పిఆర్ 126, ఎం టి యు 11 21 రకాలను సాగు చేశారు. దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయన్న అంచనాల నేపథ్యంలో ఎకరం ఒక్కింటికి 60 బస్తాల వరకు దిగుబడి వస్తుందని లెక్కలు కడుతున్నారు. మొత్తంగా 56,756 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని, పూర్తిస్థాయిలో రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు ఏర్పాటులు చేశామని అధికారులు అంటున్నారు. ధాన్యం కొనుగోలు కోసం 12 రైతు సేవా కేంద్రాలకు అదనంగా పొలసానిపల్లి, అంబర్పేట రెవెన్యూ పరిధిలో ఎఫ్ పి ఓ ఏజెన్సీల ను సిద్ధం చేశారు. ధాన్యం సేకరణ కోసం 14 లక్షల గోనె సంచులు అవసరమవుతాయని, ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం సేకరణ కోసం ఒక లక్ష గోనెసంచులను సిద్ధం చేసారు.. గత సీజన్ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మూడు గంటల వ్యవధిలో ధాన్యం దిగుమతి, 21 రోజుల లోగా ధాన్యం సొమ్ములు చెల్లింపుకు ప్రభుత్వం సన్నాహాలు చేసిందని తెలిపారు. రైతు సేవా కేంద్రం వద్ద ఖరారు చేసిన తేమశాతం ఆధారంగా మాత్రమే కొనుగోళ్లు ఉంటాయన్నారు. మండలంలో ఇంతవరకు 550 ఎకరాల విస్తీర్ణంలో కోతలు పూర్తయ్యాయని భీమడోలు వ్యవసాయ అధికారి తెలిపారు. ధాన్యం కొనుగోలు కోసం తమ శాఖ ఇతర శాఖల సహాయ సహకారాలతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత దాని తరలింపు ఇతర అంశాలను భీమడోలు మండలంలో గల వివిధ సొసైటీలకు బాధ్యతలు అప్పగించామన్నారు. ఈ మేరకు గుండుగొలను సొసైటీ మూడు రైతు సేవా కేంద్రాలు, భీమడోలు సొసైటీ ఐదు రైతు సేవా కేంద్రాలు, పూళ్ళ సొసైటీ నాలుగు రైతు సేవా కేంద్రాలు బాధ్యతలను స్వీకరిస్తాయని వీటికి అదనంగా ఎఫ్ పి ఓ ఏజెన్సీలో రెండు చోట్ల ధాన్యం సేకరణ కార్యక్రమంలో భాగస్వాములు అవుతారని తెలిపారు.

# 500 రామాలయాలకు పానకం నిమిత్తం 8 టన్నుల బెల్లం





– కానుకగా అందించిన ఎమ్మెల్యే చింతమనేని

పెదవేగి,మేజర్‌న్యూస్ : ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందించేదే రామరాజ్యమని,అటువంటి రామరాజ్యమేస్ఫూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తెలిపారు.దెందులూరు నియోజకవర్గంలోని పెదపాడు, పెదవేగి, దెందులూరు,ఏలూరు రూరల్ మండలాల పరిధిలోని గ్రామాల్లో గల దాదాపు 500 రామాలయాల్లో జరగనున్న శ్రీరామ నవమి వేడుకల నిమిత్తం పానకం తయారీ కోసం మొత్తం 8 టన్నుల బెల్లాన్ని ఎమ్మెల్యే చింతమనేని ప్రత్యేకంగా అనకాపల్లి నుంచి తెప్పించి శనివారం ఉదయం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ప్రత్యేకంగా కేటాయించిన ఆటోలు, జీపులు,కార్లు వాహనాల ద్వారా బెల్లం ఆయా గ్రామాలకు చేరుకొని రామాలయాలకు అందించే విధంగా స్థానిక కూటమి నాయకులకు ప్రత్యేక బాధ్యతలు కేటాయించారు. ప్రతి రామాలయానికి 15 కేజీల బెల్లపు కుండే ఇవ్వాలని, భక్తులు ఎక్కువగా ఉండే ఆలయాలకు అదనపు బెల్లపు కుండె లు కూడా ఇవ్వాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కూటమి నాయకులకు సూచించారు.

సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత5ఏళ్ల వైసిపి పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక వారి కష్టాలు తొలగిపోయి జీవితాల్లో ఆనందాలు తిరిగి పొందుతున్నారు అని,వాటిలో భాగంగానే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలు పండగలు కూడా ఎంతో ఆనందంగా,ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో మండలపార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), బొప్పన సుధా,లావేటి శ్రీనివాస్, నంబూరు నాగరాజు, సీనియర్ నాయకులు తాతాసత్యనారాయణ సహా పలువురు క్లస్టర్ ఇంచార్జ్లు, యూనిట్ ఇన్చార్జులు, గ్రామపార్టీఅధ్యక్షులు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం అమలుకు బాబు జగజ్జీవన్ రామ్ అవిరళ కృషి



ఏలూరు,మేజర్ న్యూస్ : ఎస్సీ ఎస్టీ బహుజన రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ కార్యాలయంలో శనివారం ఎస్సీ ఎస్టీ బహుజన రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షులు ఎం అశోక్ కుమార్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు, సమతావాది,దళితుల ఆశాజ్యోతి,భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 117 జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు మానవతా సంస్థ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మేతర అజయ్ బాబు పాల్గొని,ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అజయ్ బాబు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ని రచించి అందిస్తే దాని అమలు చేయడంలో కృషివల్యుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్. ఆయన దేశం కోసం పోరాటం చేస్తూ అణగారిని వర్గాల సమానత్వం కొరకు అలుపెరగని పోరాటం చేసి వారి అభివృద్ధికి విశిష్ట కృషి చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. కొమ్మిని ఫౌండేషన్ చైర్మన్ అనిల్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అందరికీ ఆదర్శం అని రాజకీయ చరిత్రలో సుదీర్ఘంగా 50 సంవత్సరాలు ఎంపీగా కేంద్ర మంత్రిత్వ శాఖలో పనిచేసే నిజాయితీ నిబద్ధత గల నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మేతర అశోక్ కుమార్ వెల్లిపాక ఎంకన్న చౌటుపల్లి శ్రీనివాసరావు వినుకొండ రామయ్య తోటకూర రవి జీవన్ కుమార్ తిరువీధులశ్రీను దారా సునీత,అద్దేపల్లి నాగమణి మహిళా మండలి,యూత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యతా క్రమంలో సమస్యల పరిష్కారం

# పోలసానిపల్లి అభివృద్ధికి సర్పంచ్ కృషి ప్రశంసనీయం





## బాబు జగజ్జీవన్ రామ్‌కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ధర్మరాజు

భీమడోలు,మేజర్‌న్యూస్ : ప్రాధాన్యత క్రమంలో గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను గుర్తించి సకాలంలో వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలను చేపట్టడంలో పొలసానిపల్లి గ్రామ సర్పంచ్ చూపుతున్న చొరవఅభినందనీయమని ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ఆయన శనివారం సాయంత్రం భీమడోలు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా సూరప్పగూడెం, పొలసానిపల్లి, ఇతర గ్రామాలలో ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులకు ప్రారంభోత్సవం చేశారు. పొలసానిపల్లిలో పంచాయతీ నిధులతో చేపట్టిన కొన్ని పనులకు ప్రారంభోత్సవాలు, మరి కొన్నింటికి శంకుస్థాపనలు చేశారు. మొత్తంగా మండలంలో రూ 1.20 కోట్ల ఉపాధి హామీ నిధులతో చేపట్టి పూర్తిచేసిన సిసి రోడ్లకు ప్రారంభోత్సవాలు చేశారు. పొలసానిపల్లిలో రైతుల ఉపయోగార్థం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి పొలాలను అనుసంధానం చేస్తూ మూడు కిలోమీటర్ల పొడవున ఏర్పాటుచేసిన గ్రావెల్ రోడ్డు ప్రారంభించి, దానినాణ్యత, ఇతర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన సదరు రోడ్డు నిర్మాణం వల్ల రైతులు తమ అవసరాలను ఇబ్బంది లేకుండా చూసుకోవడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తులను రవాణా ఇబ్బందులు లేకుండా తరలించవచ్చునని ఆయన దృష్టికి తెచ్చారు. ఇదే క్రమంలో గ్రామ పంచాయతీకి చెందిన రూ.5 లక్షల నిధులతో హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియల అనంతరం కార్యక్రమాలు చేపట్టేందుకు నీటి కొరత ఉన్నందున, స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆ ప్రాంతంలో బోరు ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ శాసనసభ్యుల దృష్టికి తెచ్చారు.

పొలసాని పల్లి గ్రామంలో తొలుత స్వాతంత్ర సమరయోధులు జగజ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ సహాయ సహకారాలతో ఏర్పాటుచేసిన జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రారంభోత్సవం చేశారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగజ్జీవన్‌రామ్ జాతీయ స్థాయిలో హరిత విప్లవానికి నాంది పలికారన్నారు. ఆహార గింజల ఉత్పత్తులు స్వయం సమృద్ధి సాధించేందుకు కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తో పాటు పలువురు మండల స్థాయి అధికారులు,కూటమి పార్టీలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన ఎమ్మెల్యే మద్దిపాటి





ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడిగా సంఘ సంస్కర్తగా పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబా జగజ్జీవన్ రామ్ విశేష సేవలు అందించారని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాడు వెంకటరాజు అన్నారు. మండలంలోని ఐఎస్ జగన్నాధపురం గ్రామపంచాయతీ గొల్లగూడెం గ్రామంలో శనివారం ఉదయం డాక్టర్ బాబా జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులర్పిం చారు. పి కన్నాపురం గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లంక సత్యనారాయణ, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా భాస్కర్‌రావు



నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :మండలంలోని పసలదీవి గ్రామంలో శనివారం శ్రీసిద్ది వినాయక ఆటో రిక్షా ఓనర్స్,వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. సాధారణ ఎన్నికలు మాదిరిగా ఓటర్ల జాబితా ,బ్యాలెట్ పేపర్స్,సీక్రెట్ పద్దతిలో,కౌంటింగ్ ,ఎన్నికల గుర్తు కేటాయింపు ,ఎన్నికల అధికారులతో ఎన్నిక జరిగింది.పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొగల్తూరు పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసారు.నరసాపురం నుండి పేరుపాలెం స్టాండ్కు వెళ్లే ఆటోల యూనియన్ కు ఈ ఎన్నిక నిర్వహించారు. మొత్తం 236 ఓట్లు ఉండగా 190 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష పదవి కోసం కలిసిపూడి ప్రసాద్, లక్కవరపు భాస్కర్ రావు మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈ పోటీలో కలిసిపూడి ప్రసాద్ కు 94 ఓట్లు రాగా లక్కవరపు భాస్కర్ రావుకు 96 ఓట్లు వచ్చాయి. రసవత్తరమైన పోటీలో 2 ఓట్లు తేడాతో పేరుపాలెంకు చెందిన లక్కవరపు భాస్కర్‌రావు యూనియన్‌అధ్యక్షుడుగా గెలుపొందారు. గెలుపొందిన భాస్కర్ రావును పలువురు యూనియన్ సభ్యులు పుష్పగుచ్చాలుఅందించి అభినందించారు.ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, యూనియన్ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి జగజ్జీవన్ రామ్ కృషి

### ప్రభుత్వ విప్ నాయకర్



మొగల్తూరు,మేజర్‌న్యూస్ :మండలంలోని కేపి పాలెం సౌత్ బెల్లంకొండ వారి మెరకలో బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ప్రభుత్వ విప్,నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు.ముందుగా బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన,టిడిపి, బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# మాదిగ పరిషత్ ఆధ్వర్యంలో జగజ్జీవన్ రామ్ జయంతి



**నరసాపురం,మేజర్‌న్యూస్:**భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రాం 117వ జయంతి కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ మాదిగ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలోని భూపతి వారి వీధిలో గల సంఘ కార్యాలయంలో ఘనంగా జరిగింది.బాబూ జగ్జీవన్ రాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏపీ మాదిగ సంక్షేమ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు తెన్నేటి సురేష్ మాదిగ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోదుడిగా, సంఘ సంస్కర్తగా, గొప్ప రాజకీయ వేత్తగా డాక్టర్ బాబూ జగ్జీవన రాం దేశానికి చేసిన సేవలు అమోఘమని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుకై అను నిత్యం చట్టసభల్లో జగ్జీవన్ రాం తన గళం వినిపించారని అన్నారు. అప్పట్లో ఆయన్ను బాపూజీ అని ముద్దుగా పిలిచే వారని గుర్తుచేసారు. సుమారు నలభై యేళ్ళ పాటు వివిధ శాఖల మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి సేవలందించడం గర్వకారణమని కొనియాడారు. అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన "ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్" అనే సంస్థను స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించార ని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రాం, మహాత్మ జ్యోతిరావు పూలే వంటి మహనీయుల ఆశయాలు కొనసాగింపుకు నేటి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రంలో సంఘ నాయకులు తెన్నేటి ఏసుబాబు, సిర్రా రాధాకృష్ణ, కొండేటి రాజు పాల్, మూటూరి లావణ్య కుమార్, తెన్నేటి సునీల్, మెట్టపల్లి సుందర్ సింగ్, చెట్టుంశ్రీధర్, సనమండ్ర డేవిడ్, లక్కవరపు బుజ్జిబాబు,ఉల్లంపర్తి వెంకటేశ్వర్లు, చెట్టుం చిట్టిబాబు, తెన్నేటి రవి, ఉల్లంపర్తి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రొయ్యలపై అమెరికా దిగుమతి సుంకం రద్దు చేయాలి

**– నష్టాల్లో కూరుకుపోతున్న రైతులను ఆదుకోవాలి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** మన దేశం నుండి అమెరికాకు ఎగుమతి అవుతున్న రొయ్యలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దిగుమతి సుంకం 26 శాతం విధించడం దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. స్థానిక అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన అమెరికా దిగుమతి సుంకాలు భారతదేశ వ్యవసాయ రంగంపై ప్రభావం అనే అంశంపై సమావేశం నిర్వహించారు. అమెరికా ప్రపంచ దేశాలపై దిగుమతి సుంకాల భారాలు వేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తక్షణమే కలుగజేసుకుని ట్రంప్ విధించిన సుంకాన్ని రద్దు చేయించాలని కోరారు. లేదంటే ఆ ప్రభావం ఇక్కడి రొయ్యల గిట్టుబాటు ధరలపై పడుతుందన్నారు. ఇప్పటికే భారతదేశ రొయ్యలపై అమెరికా డంపింగ్ డ్యూటీ పేరుతో 3.88 శాతం, కౌంటర్ వయలింగ్ డ్యూటీ 5.77 శాతం విధించిందని, ట్రంప్ తాజాగా విధించిన సుంకంతో కలుపుకొంటే మొత్తం 35.65 శాతం భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆక్వా రైతులు పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయారని చెప్పారు. అమెరికా నిర్ణయాలతో నష్టపోతున్న ఆక్వా రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఆదర్శవంతమైన మహా నేత జగజ్జీవన్ రామ్



ఏలూరు,మేజర్ న్యూస్ : భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఆయనచిత్రపటానికి పూల మాలలు వేసిజయంతి వేడుకలు ఘనంగా జరిపరు. ఈ సందర్భంగా రాజనాల మాట్లాడుతూ భారతదేశానికి ఒక దిక్సూచి లాగా ఆయన ఆలోచనలు ఉండేవని దళిత జాతికే కాకుండా భారతదేశానికి ఒక ఆదర్శవంతమైన రాజకీయ నాయకుడని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏలూరు బ్లాక్ టు అధ్యక్షులు లంక రామ్మోహన్,జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ గౌడు రంగబాబు,పార్టీ నాయకులు ప్రతాప బాల వెంకట సుబ్రహ్మణ్య శర్మ,కేఎస్ఎన్ మూర్తి,తాళ్లూరు చక్రవర్తి,ఎస్సీ సెల్ నల్లగట్ల అనిల్,రంభ కిషోర్ ,సాదే బాబు ప్రసాద్,సుంకర సుబ్బారావు ,తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమాజం కోసం,అంటరాని తనం నిర్మూలనకు పోరాడిన జగజ్జీవన్ రామ్



**కాళ్ళ,మేజర్ న్యూస్ :** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం కాళ్ల మండలం వేంపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి మాట్లాడుతూ చిన్ననాటి నుండి సమాజం కోసం, అంటరాని తనం నిర్మూలన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అన్నారు. సమ సమాజం కోసం రిజర్వేషన్లు కల్పించడానికి వారు కారకులుగా ఉన్నారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీతో కలిసి ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. దళితులు హక్కులు, సమ సమాజం కోసం న్యాయవాద వృత్తితో ఎంత కృషి చేయడం జరిగిందన్నారు. వారు చేసిన కృషి, స్ఫూర్తితో అందరూ అభివృద్ధి బాటలో నడవాలని కోరుకుంటున్నానన్నారు. దళితులు చదువుకుంటేనే అభివృద్ధి చెందుతారని, దళితులు చదువుకోవడానికి అభివృద్ధి చెందడానికి వారు చేసిన కృషి ఎనలేనిది అన్నారు. ఆ రోజుల్లోనే దళితులందరు ఉన్నత ఉద్యోగాలను పొందడానికి జగజ్జీవన్ రామ్ భవన్ ఏర్పాటు చేసి పోటీ పరీక్షలకు తర్ఫీదును ఇవ్వడం జరిగేదన్నారు. వారి బాటలోనే వారి కుమార్తె మీరా కుమారి కూడా పార్లమెంట్ స్పీకర్ గా వ్యవహరించి అందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బివిఎస్ బి రామాంజనేయ రాజు, గ్రామ సర్పంచ్ యిర్రింకి పద్మావతి, ఎంపీడీవో స్వాతి ఈవోపీఆర్డి భాస్కర్ రావు, పంచాయితీ కార్యదర్శి సుంకర వెంకటేష్,వార్డు సభ్యులు, మదర్ థెరీసా యూత్ కమిటీ, వేంపాడు పంచాయితీ సిబ్బంది, గ్రామ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# 7న శ్రీ సూర్య డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీసూర్య డిగ్రీ కళాశాలలో ఈనెల 7వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు విద్యా సంస్థల సెక్రటరీ ఘంటసాల బ్రహ్మాజీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యోగ దిక్సూచి – వెస్ట్ గోదావరి ప్లేస్మెంట్ డ్రైవ్"లో భాగంగా సోమవారం ఉదయం 10 గంటల నుండి శ్రీహరి పేట లోని కళాశాల ఆవరణలో ఇంటర్వ్యూలు జరుగుతాయని అన్నారు. దివిస్ లేబరేటరీ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ తదితర సంస్థల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు. ఇంటర్వ్యూలలో పాల్గొనే అభ్యర్థులు బయోడేటాతో పాటు, జాబ్ ఎలిజిబుల్ సర్టిఫికెట్, ఆధార్ జిరాక్స్ తదితర వాటితో సకాలంలో హాజరు కావాల్సిందిగా బ్రహ్మాజీ కోరారు. వివరాల కోసం9502024765 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

# బెల్టు షాపు నిర్వాహకుడి అరెస్టు



**పాలకొల్లు, మేజర్‌న్యూస్ :**ఎక్సైజ్ స్టేషన్ దాడులలో బెల్ట్ షాపు నిర్వాహకుడిని అరెస్టు చేశారు. అతని వద్ద నుండి 7 మద్యం సీసాల స్వాధీనం చేసుకున్నారు. ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ శనివారం నిర్వహించిన దాడులలో పోడూరు మండలం, పండితవల్లూరు గ్రామంలో జి.శ్రీనివాసు అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 7 మద్యం బాటిళ్ళును స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ దాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు.

# సామాజిక న్యాయం కోసం కృషి చేసిన బాబు జగజ్జీవన్ రామ్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి ని బీసీ సబ్ ప్లాన్ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన పోరాట వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఆర్ పేట సంఘం కార్యాలయంలో జరిగింది. జగజీవన్ రామ్ చిత్రపటానికి కెవిపి ఎస్ జిల్లా నాయకులు మంచెల్ల ఇసాక్ పూలమాలవేసి జోహార్ లు అర్పించారు ముందుగా బీసీ సబ్ ప్లాన్ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు మాట్లాడుతూ జగజీవన్ రామ్ చిన్ననాటి నుండి అంటరానితనానికి కుల వ్యవక్షకు గురయ్యారని పాఠశాలలో విద్యార్థులకు కులాల వారీగా త్రాగునీరు ఇచ్చేవారని ఆ చర్యకు మనస్సు కలిసి వేసిందని త్రాగునీటి కుండలకు చిల్లులు పెట్టి వారి నిరసనను తెలియ చేశారని తెలిపారు. బీసీ జేఏసీ నాయకులు ఉక్కుసూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం యావత్ జీవితాన్ని ఫణంగా పెట్టి పని చేసిన మహొూన్నతుడు జగజీవన్ రామ్ అని కొనియాడారు. మంచెల్ల ఇసాక్ మాట్లాడుతూ వారి జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# త్రాగునీరు అందించడంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలి



**భీమవరం,మేజర్ న్యూస్ :** జన సమూహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీరు, మజ్జిగ అందించాలి. శనివారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, పిఎం సూర్యఘర్, పింక్ టాయిలెట్స్ ఏర్పాటు, పార్కుల అభివృద్ధి అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళ నుండి చెత్త సేకరణ బాగానే జరుగుతుందని, కానీ తడి, పొడి చెత్త వేరు చేసే ప్రక్రియ మందకొడిగా జరుగుతోందన్నారు. వినియోగించిన కొబ్బరి బొండాలు, మొక్కజొన్న వంటి వ్యర్థ పదార్థాలు రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వేయకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వేసవి దృష్ట్యా జిల్లాలో ఎక్కడ త్రాగునీటికి కొరత లేకుండా ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను పూర్తిగా నింపుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రజలకు త్రాగునీటి సరఫరాకు ఏమైనా ఇబ్బందులు వస్తే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలో మినరల్ వాటర్ సరఫరా చేస్తున్న ప్రైవేట్ యూనిట్లను తనిఖీ చేసి మంచినీరు క్వాలిటీని పరిశీలించాలన్నారు. ఎండలు తీవ్రత దృష్ట్యా జన సమూహాలు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో షామియానాలు, చలివేంద్రాలు ఏర్పాటుచేసి మంచినీరు, మజ్జిగ ప్రజలకు అందించే ఏర్పాటు చేయాలన్నారు. ఎండలు దృష్ట్యా వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముఖ్యమైన ప్రదేశాల్లో బ్యానర్లు, గోడపత్రికలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు.

బస్టాండ్, రైల్వే స్టేషన్ ల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రెస్టారెంట్లు, హోటల్స్ ను తరచుగా తనిఖీలు చేసే ఆహార పదార్థాలకు వారు వినియోగిస్తున్న ఆయిల్, ముడి సరుకులు క్వాలిటీని తనిఖీ చేయాలని, క్వాలిటీ లేని సరుకులను వినియోగిస్తే వారిపై కేసు నమోదు నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, తణుకు మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్, నరసాపురం మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య, ఆకివీడు మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర ఆవిష్కరణ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కోర్టు నందు భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయని జిల్లా బార్ అధ్యక్షులు కోనేరు సీతారాం తెలిపారు. ఏలూరు జిల్లా జడ్జి సునీల్ కుమార్ మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధులు సంఘసంస్కర్ణకర్తగా తన పరిపాలనలో అనేక మార్పులు తీసుకొచ్చిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రావుని కొనియాడారు. అదే విధంగా 27 సంవత్సరాలకే శాసనమండలికి ఎన్నికయి దేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా రక్షణ మంత్రిగా వ్యవసాయ శాఖ రైల్వే సివిల్ సప్లై మంత్రిగా పనిచేసే 52 ఏళ్ళు పార్లమెంటు సభ్యునిగా ఎన్నిక అనంతరం భారతదేశానికి ఎన్నో సేవలందించిన మహానుభావులని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరి కె వరప్రసాదరావు న్యాయవాది,సామాజిక కార్యకర్త జిల్ల జడ్జ్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రత్న ప్రసాద్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి నోముల రాముడు బార్ జాయింట్ సెక్రెటరీ రత్నరాజు అబ్బినేని విజయ్ కుమార్ బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కానాల రామకృష్ణ సీనియర్ న్యాయవాది మద్దాల గోపాల్ మట్ట గొల్లపల్లి మురళి ,బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## బడుగుల సంక్షేమం కోసం పోరాడిన దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఏలూరు ఫైర్ స్టేషన్ సమీపంలో ఉన్న జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్. కార్యదర్శి రామారావు. తదితరులు ఈ సందర్భ ంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోరాడిన దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.

# 7న ఆటో నగర్లో స్థలాల కోసం ర్యాలీ

**– యూనియన్ అధ్యక్షులు హేమ శంకర్**



**ఏలూరు,మేజర్న్యూస్ :** ది ఏలూరు కార్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటోనగర్ బి.బిట్ నందు ఆటో నగర్ లో స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ది ఏలూరు కార్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ అధ్యక్షులు ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ15సంవత్సరాలు పైగా ఏలూరు నగరంలో సొంతంగా షెడ్లు నిర్వహించుకుంటూ జీవనోపాధి పొందుతున్న సుమారు 200 మంది కార్మికులకు ఆటోనగర్లో స్థలాలు కేటాయింపులు చేయకపోవడం వలన ఏలూరు నగరంలో షెడ్లు నిర్వహిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా మినీ బైపాస్ రోడ్డు, పవర్ పేట, సత్రంపాడు తదితర ప్రాంతాల్లో కార్ రిపేర్ మెకానిక్ షెడ్లు ఎక్కువగా ఉన్నాయని ముఖ్యంగా మినీ బైపాస్ రోడ్డు మెకానిక్ షెడ్లు ఏర్పాటు చేసిన తర్వాతనే మరింత అభివృద్ధి చెందిందని తెలిపారు. ఏలూరు నగరంలో షెడ్లు నిర్వహిస్తున్న వారికి ఆటోనగర్ నందు స్థల కేటాయింపులు చేయకుండా మాజీ అధ్యక్షులు మాగంటి నాగభూషణం వివక్ష చూపించారని తద్వారా అనేకమంది అనేకమంది అన్ని అర్హతలు ఉన్న ఆటోనగర్లో స్థలాలు పొందలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం ఎఐటియుసి ఆద్వర్యంలో ఈ నెల 7వ తేదీ సోమవారం ఉదయం ఫైర్ స్టేషన్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ,కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా తమ సమస్యను ప్రభుత్వానికి తెలియజేయాలని సమావేశం తీర్మానించింది.ఈ సమావేశంలో యూనియన్ కార్యదర్శి బొండాడ హరి నారాయణ మూర్తి, సహాయ కార్యదర్శి కొప్పిశెట్టి వెంకటపతి,మాజీ కార్యదర్శి కాదులూరీ చంద్ర శేఖర్, కోశాధికారి కాటూరి శ్రీధర్,కమిటీ సభ్యులు గ్రంధి నాగ రవి కిషోర్,పాలకొండ శ్యాం ప్రసాద్, బొడ్డు సురేష్, బిక్కసాని శ్రీనివాస్,గొర్రెల సీతారామయ్య,కోసూరి సురేష్,అరిగెల కాశీ విశ్వనాథ్, పెట్ట నాగు,తాళ్లూరి బాబురావు, మూసాఖాన్, టేకిపూడి పండు, ఆరేపరపు రఘు, తదితరులు పాల్గొన్నారు.

## పగలు ఎండ మధ్యాహ్నం వర్షం





**ద్వారకాతిరుమల, మేజర్న్యూస్:** ఏప్రిల్ నెలలో ఎండలు ముందుగానే అధికంగా కాస్తున్నాయి.మండలం అంతా పగలు ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం ఉదయం అంతా ఎండతో ఉండి మధ్యాహ్నం ఒకసారి గా మేఘావృతమై ద్వారకాతిరుమల గ్రామంలో గంటపాటు వర్షం కురిసింది.దీంతో చల్లటి వాతావరణంలో ప్రజలు సేద తీరారు.

### బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు

**అరుంధతి యువసేన ఆధ్వర్యంలో**

**ఘనంగా జయంతి, విగ్రహానికి నివాళులు, కేక్ కటింగ్**

**జీలుగుమిల్లి, మేజర్న్యూస్:** మండలంలోని దర్భగూడెం గ్రామంలో స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. అరుంధతి యువసేన సంఘం, అరుంధతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ దళిత వర్గాల అభివృద్ధి కోసం బాబు జగజ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిది అని కొనియాడారు. ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.అలాగే విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్, వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ సున్నం సురేష్, టిడిపి గ్రామ ప్రెసిడెంట్ తమ్మన సాంబశివరావు, అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ కుమ్మరపల్లి ప్రకాశం, సంఘం పెద్దలు జాలా పెద్దిరాజు, తగరం నాగు, యూత్ అధ్యక్షులు కలపాల రాము, ఆదూరి రాంబాబు, వంశీ, అప్పలరాజు గూడెం యూత్ సభ్యులు బిజెపి నాయకులు సుబ్బారావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## రహదారి రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** చింతలపూడి నగర పంచాయతీ లో శనివారం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఆ వర్షానికి నేల కూలిన భారీ వృక్షాలను రహదారి రాకపోకలకు అంతరాయం లేకుండా ఎస్సై కుటుంబరావు దగ్గరుండి చర్యలు తీసుకున్నారు.

### వాడవాడలా జగజ్జీవ్ రామ్ జయతి ఉత్సవాలు



**యలమంచిలి,మెజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా దేశ ఉప ప్రధాని బాబు జగజ్జివన్ రామ్ 117జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖ నేతలు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు .చించి నాడ గ్రామంలోజగజ్జీవన్ రామ్ జీవిత చరిత్ర పై.వ్యాచరచన పోటీలు నిర్వహించారు.వ్యాసరచన, పోటీల్లో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు సాదించిన తెన్నేటి వైశాలి ,తెన్నేటి జయరాజు, తెన్నేటి రాజ్యలక్ష్మి తెన్నేటి తేజస్విని, పల్లేరు సంధ్య,తెన్నేటి శిరీష, పల్లేరు తరుణ్,అలాగే లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్,వాలీ బాల్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.వీరికి అరుంధతి పేట సంఘ పెద్ద తెన్నేటి సంపత రావు, యు.టీ.ఎఫ్ నాయకులు సరిపల్లి జయ ప్రభ,దేవ సుధాకర్ పేట సంఘ పెద్దలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి. పి.యం మండల కార్యదర్శి కానేటి బల రాజు నాయకులు బాతి రెడ్డి జార్జి, టీ.నాగరాజు,టీ.స్టాలిన్,టీ.శివాజీ, బి.పద్మ రాజు, పి.వెంకట స్వామి,పి.కిరణ్, ఎ.జోసెఫ్, సీహెచ్. నరేష్, ఎస్.భాస్కర రావు,ఎస్.నాగమణి, ఎం.ఇజ్రాయేలు, ఎం.అహ రోను ,సంఘ పెద్దలు,యూత్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త డా.బాబు జగజ్జీవన్ రామ్





ఏలూరు,మేజర్న్యూస్ : డా.బాబు జగజ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త అని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి అన్నారు. డా.బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు హాలులో శనివారం సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి,ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య , మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, తదితరులు డా. బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ డా.బాబు జగజ్జీవన్ రామ్ పేదవర్గాల సంక్షేమానికి ఎంతో కృషిచేశారని, విలువలతో కూడిన రాజకీయ జీవితం గడిపారన్నారు.

అంతటి మహనీయుని జీవితాన్ని ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ డా.బాబు జగజ్జీవన్‌రామ్ అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. సమాజంలో అంటరాని తనం, కులవివక్షను రూపుమాపేందుకు కృషిచేశారని,ఆయన చేసిన సేవలను ప్రజలలోనికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని,డా.బాబు జగజ్జీవన్ రామ్ అందించిన స్ఫూర్తితో సమాజాభివృద్ధికి నేటి యువత కృషిచేయాలన్నారు. ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ డా. బాబు జగజ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జయప్రకాశ్, మైనారిటీల సంక్షేమ శాఖాధికారి ఎన్.ఎస్.కృపావరం, ఉద్యానవనశాఖ డిడిరామ్మోహన్,ఏలూరు తహసీల్దార్ శేషగిరిరావు, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు ఎస్.ఎం.ఆర్.పెదబాబు, షెడ్యూల్డ్ కులాల సంఘాల నాయకులు పొలిమేర హరికృష్ణ, మెండెం సంతోష్ కుమార్, దాసరి ఆంజనేయులు, మేతర అజేయబాబు, కలపాల రవి,నేతల రమేష్‌బాబు, ధనియాల శంకర్, తోకల రాజేష్,దేవరకొండ వెంకటేశ్వర్లు,ప్రభృతులు పాల్గొన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



**యలమంచిలి,మేజర్న్యూస్ :** కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు వ్యతిరేకంగా బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ మే 20వ తేదీన కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నేత జవ్వాది శ్రీనివాస్ పిలుపునిచ్చారు, శనివారం స్థానిక ఉమా నరసింహ కళ్యాణ మండపం నందు అంగన్వాడీలు ఆశాలు మధ్యాహ్న భోజన కార్మికులు భవన నిర్మాణ కార్మికులు సంయుక్త సమావేశం సీఐటీయు మండల అధ్యక్షురాలు కె శ్రీవర్ధిని అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులకు జీవించే హక్కును రించే విధంగా విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి దేవ సుధాకర్ నాయకులు కానేటి బాలరాజు, పద్మశ్రీ, చిన్ని తల్లి,నాగలక్ష్మి, నిర్మల కుమారి, సుధారాణి,హేమలత,స్వాతి జ్యోతి, పెద్దింట్లు, మంగ, హాసిని, శకుంతల, ప్రసన్న, శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## రాజకీయ దురంధరుడు బాబూ జగ్జీవన్ రామ్



**భీమవరం,మేజర్ న్యూస్ :** ఒక కులం కాదు మాతం కాదు వ్యక్తులు కాదు వ్యవస్థ ముఖ్యమని, నిర్దిష్ట భావాలతో జీవించిన రాజకీయ దురంధరుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ధన్యజీవి అని భీమవరం జంక్షన్ రైల్వే స్టేషన్ ఎస్ఏం చక్రవర్తి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో భీమవరం జంక్షన్ రైల్వే స్టేషన్ లో బాబూ జగ్జీవన్ రామ్ శిలాఫలకం వద్ద 118వ జయంతి వేడుకలను నిర్వహించారు. దేశ క్షేమమే తన క్షేమంగా పరిపాలన చేసి నిష్పక్షాపాతంగా నిర్మొహమాటంగా వ్యవహరిస్తూ పరిపాలక రంగానికి ఆదర్శనీయులుగా నిలిచారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం బాబు జగ్జీవన్ రామ్ ఎంతగానో కృషి చేశారని ఆయన సేవలను ఎనలేనివని, 1961లో భీమవరం వచ్చారని అన్నారు. న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు, కంతేటి వెంకటరాజు, కుక్కల బాల, జానపాటి మధుసధన్ రావు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బధిరుల పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి




**ఏలూరు,మేజర్న్యూస్ :** స్థానిక దొండపాడు నందు ఉమా ఎడ్యుకేషన్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం,పరివర్తన్ బదిరుల పాఠశాల సంయుక్త ఆదర్వ్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథి విభిన్న ప్రతిభావంతులు ,వయోవృద్దుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1908లో ఒక దళిత కుటుంబంలో జన్మించిన ఆయన బీహార్‌లోని ఒకచిన్న గ్రామం నుండి భారత ఉప ప్రధానమంత్రి వరకు చేసిన ప్రయాణం స్థితిస్థాపకత,దృఢ సంకల్పంతో కూడుకున్నది. వ్యవసాయం, కార్మిక హక్కులు, రక్షణ, పార్లమెంటరీ పాలన వంటి రంగాలను ప్రభావితం చేస్తూ దశాబ్దాలుగా ఆయన పని చేశారన్నారు. సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు,సామాజిక సమానత్వం కోసం,అణగారిన వర్గాలను అభ్యున్నతికి పోరాడిన యోధుడు, మాజి ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్, దళితులు ఇతర వర్గాల కోసం పార్లమెంట్‌లో కృషి చేసి, చరిత్రలో నిలిచి పోయిన నాయకుడు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిడిఆర్ సి సిబ్బంది,పాఠశాల సిబ్బంది,డి.ఎడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక శాంతినగర్‌లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని, కులరహిత సమాజం కోసం ఎనలేని కృషిచేసిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ విభాగం నాయకులు,కార్యాలయం సిబ్బంది బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. తన పాలన దక్షతతో దేశానికి ఎనలేని సేవలు అందించిన బాబూ జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, ఎస్సీ సంఘాల నాయకులు మెండెం సంతోష్,ఎన్ఏడి పాల్, కె.ప్రేమ్,ఎన్. కార్తీక్, పి.రమణ. తదితరులు పాల్గొన్నారు.

## దళిత జన బాంధవుడు బాబు జగజీవన్ రామ్



ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : దళిత ధీన జన బాంధవుడు బాబు జగజీవన్ రామ్ అని దళిత నేతలు కొనియాడారు. ముదినేపల్లి మండలంలో భారత మాజీ ఉప ప్రధాని దళిత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కృషివలుడు బాబు జగజీవన్ రామ్ 117వ జయంతిని యువత అత్యంత ఆనందోత్సాహాల తో జరుపుకున్నారు. ఈ సందర్భంగా చేవూరు దళితవాడలో, పెదపాలపర్రు , పేరూరు , ముదినేపల్లి అంబేద్కర్ నగర్ కాలనీ , దేవరం , గురజ , సంకర్షణపురం , పెనుమల్లి తదితర గ్రామా ల్లో ఆయన విగ్రహాలకు ,చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు,ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్,వైస్ ఎంపీపీ చొప్పర్ల సునీత ,ఎసుపోగు దానియేలు, పరిసిపోగు ప్రసాద్, దావీదు, ఇశ్రాయేలు,సువర్ణరాజు, గుంతు మోహన్ తదితరులు నిర్వహిం చిన ర్యాలీలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నతనంలోనే స్వాతంత్ర ఉద్యమానికి ఆకర్షితులై జగ్జీవన్ రామ్



**కైకలూరు,మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమర యోధుడు సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాయ్ 117వ జయంతి సందర్భంగా కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు కూటమి నాయకులతో కలిసి డాక్టర్ బాబు జగ్జీవన్ రాయ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తధానంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే స్వాతంత్ర ఉద్యమం పట్ల ఆకర్షితులై 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి నాగరాజు,జల్లి లక్ష్మణస్వామి, కోపనాతి రాము, అంద్రాజు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం స్పందించకపోతే రొయ్య సాగుకు క్రాప్ హాలిడే

**7న ఆక్వా రైతుల సదస్సు**

**: ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గాంధీ భగవాన్‌రాజు**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఈనెల 7వ తేదీన పూలపల్లి వద్ద పాలకొల్లు, ఆచంట,నరసాపురం నియోజకవర్గాల ఆక్వా రైతుల మెగా సదస్సు నిర్వహిస్తున్నట్లు జై భారత్ క్షీరారామ ఆక్వా రైతు సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు చెప్పారు. ఆక్వా కార్యాలయం మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే రొయ్య ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాసెసింగ్ ప్లాంట్లు సిండికేట్ అయి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. అమెరికా సుంకాలు పెంచిందని గత 3 రోజులుగా కొనుగోళ్ళు బంద్ చేశారని చెప్పారు. 2, 3 చోట్ల కొనుగోలు చేస్తున్నా కిలో రూ.200 లరేటుకు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. ఇలా ధరలు ఉంటే రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అన్నారు. 7వ తేదీ సదస్సులో అవసరం అయితే క్రాప్ హాలిడే ప్రకటించేందుకు సమావేశం నిర్ణయం తీసికొంటుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది అని దీనిపై



ప్రభుత్వం కూడా స్పందించి వెంటనే ప్రాసెసింగ్ ప్లాంట్లతో మాట్లాడాలని కోరారు. ఇంకా సమావేశంలో సంఘ కార్యదర్శి బోనం చినబాబు, జాన్ రాజు,పెన్మెత్స సత్యనారాయణ రాజు రుద్రరాజు సత్యనారాయణ రాజు ,అంగర వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కోడి వ్యర్థాల లారీ సీజ్ : ముగ్గురిపై కేసు నమోదు




**పెదపాడు ,మేజర్ న్యూస్ :** నూజివీడు డిఎస్పి కెవివిఎన్ వి ప్రసాద్ పెదవేగి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఆదేశాలపై పెదపాడు ఎస్ఐ కట్టా శారదా సతీష్ కోడి వ్యర్ధాలు అక్రమ రవాణాపై జల్లెడ పడుతున్న పోలీస్ యంత్రాంగం. శనివారం ఎస్ఐ శారదా సతీష్‌కి రాబడిన సమాచారం మేరకు వాహన తనిఖీలు నిర్వహించుచుండగా పెరికిడు రోడ్ భారత్ బెంజ్ ఎపి 39 విఎ 5671 వాహనం లలో కోడి వ్యర్థాలు కలిగి ఉన్న లారిని, లారీలో ఉన్న కోడి వ్యర్థాలను సీజ్ చేసి వాహన డ్రైవర్ , వాహన యజమాని,చేపల చెరువు యజమానిపై కేసును నమోదు చేశారు. కోడి వ్యర్థాలను ధ్వంసం చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

# కార్మికుల పక్షపాతి మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్

**– ఆర్టీసీ జోనల్ చైర్మన్,జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** సామాజిక సమానత్వం కోసం వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన గొప్ప దార్శనికుడు డా.బాబూ జగజ్జీవన్ రామ్ ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు కొనియాడారు. శనివారం బాబూ జగజ్జీవన్ రామ్ 117 వ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ లోని ఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పేదరికంలో జన్మించి అకుంఠిత దీక్షతో, అత్యున్నత స్థాయికి ఎదిగిన మహానాయకుడు,సంక్షేమ రాజ్యం కోసం విశేష కృషి చేసిన మాజీ ఉప ప్రధాని, కార్మికుల పక్షపాతి అని కొనియాడారు. ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీని తరపున ఆ గొప్ప యోధుడికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. వారి ఆశయాలను మనమందరం ఆశయ సాధన కోసం పనిచేయాలని వారి జయంతి సందర్భంగా జనసేన పార్టీ నుండి పవన్ కళ్యాణ్ తరపున అణగారిన వర్గాల వారి తరపున వారికి ఘన నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఏలూరు నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి పల్లి విజయ్, నాయకులు వీరంకి పండు,ఎట్రించి ధర్మేంద్ర,బొత్స మధు,అగ్గాల శ్రీనివాస్,జనసేన రవి,గొడవర్తి నవీన్, దాసరి బాబీ, భూపతి ప్రసాద్,పల్లీ రాజా,లెహర్, ఎస్సీ నాయకులు పొలిమేర హరికృష్ణ, జీ.మోజేష్, పలివెల చంటి, అనుపనూరి పున్నయ్య తదితరులు పాల్గొన్నారు..

# సీ.సీ.రోడ్లు పరిశీలించిన ఎమ్మెల్యే ,జనసేన ఇంచార్జీ



ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక 6వ డివిజన్ పరిధిలోని మాదేపల్లి ఇందిరా కాలనీలో కూటమి ప్రభుత్వంలో నిర్మితమవుతున్న సీ.సీ.రోడ్లను శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)తో కలిసి పరిశీలిస్తున్న ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు. ఈ కార్యక్రమంలో ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి,ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.3 కోట్లతో బాబు జగజీవన్ రామ్ పేరుతో కళ్యాణ మండపం





**– మహిళలు, దివ్యాంగులకు**

**చీరలు,దుప్పట్లు,బియ్యం అందజేసిన మంత్రి**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ధర్మారావు ఫౌండేషన్ చైర్మన్,మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో శనివారం బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి కుటమి నాయకులు, దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచారు. సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయ సెంటర్లో బాబు జగజ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు మంత్రి రామానాయుడు,మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్,ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నమట్ల ఖబర్ది,జనసేన జిల్లా కోఆర్డినేటర్ తులా రామ లింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మహిళలు, దివ్యాంగులకు చీరలు, దుప్పట్లు,బియ్యం ప్యాకెట్టులను మంత్రి రామానాయుడు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ బాబు జగజ్జివన్ రామ్ ఆశయాల బాటలో నేటి తరంతోపాటు భవిష్యత్ తరాలు నడవాలన్నారు. దేశ ఉప ప్రధానిగా, పలు మంత్రిత్వ శాఖలో పనిచేసిన బాబు బాబు జగజీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధులే కాదు గొప్ప సంఘసంస్కర్తని మంచి రామానాయుడు ప్రశంసించారు. పాలకొల్లులో బాబు జగజీవన్ రామ్ పేరుతో రూ3 కోట్లతో కళ్యాణ మండప నిర్మాణంనకు కృషి చేస్తానన్నారు. చంద్రబాబు హయాంలోనే దళితుల అభివృద్ధి సంక్షేమం కోసం ఎస్సీ ఎస్టీ కమిషనర్ ఏర్పాటు చేసి 28 జీవోలను తీసుకు వచ్చారన్నారు.గత టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో పాలకొల్లు పట్టణంలోని ఎస్సీ వార్డుల్లో రూ.45 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా వైసిపి ప్రభుత్వంలో రూపాయి పని నోచుకోలేదన్నారు. పాలకొల్లులో గత టిడిపి ప్రభుత్వంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనాన్ని సుందరవణంగా నిర్మిస్తే గత వైసిపి ఐదేళ్లలో కనీసం రంగులు కూడా నోచుకోలేదన్నారు.

పాలకొల్లు నియోజ కవర్గంలో ఎస్సీలకు అండగా తోడుగా ఉంటానని మంత్రి రామానాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు పెచ్చేటి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ధి,తులా రామలింగేశ్వరరావు, పసుపులేటి రాజేష్ ఖన్నా, పసుపులేటి చిన్న, ప్రభాకర్,కుందుర్తి సురేష్, కొండేటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి జగజ్జివన్ రామ్ సేవలు అమోఘం

**– టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.దాసరి శేషు**



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** సుదీర్ఘ పార్లమెంటేరియన్ గా మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జివన్ రామ్ ఈదేశానికి ఎనలేని సేవలు చేశారు అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. ఈరోజు ఆయన జయంతి సందర్భంగా శ్రీనివాసపురంలో ఎస్సిసెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న దాసరిశేషు ముందుగా స్థానిక నేతలతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్షణ శాఖ మంత్రిగా ఆయన పనిచేసి భారతదేశానికి చారిత్రక విజయం అందించారని వ్యవసాయ శాఖ మంత్రిగా చేస్తూ రైతుల కోసం కార్మికుల కోసం అనేక చట్టాలు చేసారని సుధీర్ఘ పార్లమెం టేరియన్‌గా ఆయన దేశానికి చేసిన సేవలు ఆమోఘమని ఆయన్ని చరిత్రలో చిరస్థాయిగా నిలిపాయని కొనియాడారు. బాబు జగజ్జివన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి వారిలో మండల అధ్యక్షుడు సాయుల సత్యనారాయణ, జనసేన జిల్లా కార్యదర్శి గురుజు ఉమా మహేశ్వరి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు నంబూరి రామచంద్రరాజు, చిట్టిబొయిన రామలింగేశ్వర రావు,మీడియా కోర్డినేటర్ చెరుకూరి శ్రీధర్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి కంపా రాజేంద్ర, యడ్లపల్లి ఏడుకొండలు, రాగాని శ్రీను, ఎలికే ప్రసాద్, బూసా సత్యనారాయణ, తగరం నాగేశ్వరరావు, కాకాని నాగరాజు, తడిగడప గంగరాజు, దుర్గేష్, వసంతాటి రాంబాబు, జజ్జవరపు శ్రీను తదితరులు ఉన్నారు.